# తెలుగువాణి

29వ వార్షిక సంచిక



నవంబర్ 2019 తెలుగు సాంస్కృతిక సంఘం, ఆస్టిన్ Vol. 29 No.1


TRINITY TEXAS REALTY INC.
Integrity and Excellence in Real Estate
#1 in REAL ESTATE
SIJO VADAKKAN
BROKER/ REALTOR, GRI, CNE
sijo@trinitytxrealty.com
MAX
PLATINUM TOP 50 | 2019 WINNER
AUSTINboard of REALTORS
NARPM
ACCREDITED BUSINESS
www.trinitytexasrealty.net
512 - 740 - 2262 / 512 - 279 - 4596
With
Best Compliments
From
TRUSTED
REALTY
CASH BACK
UP TO 3%
FOR BUYERS
BOBBY MATHEW
512-387-6869
REAL ESTATE | PROPERTY MANAGEMENT

# తెలుగువాణి

## 29వ వార్షిక సంచిక

Vol. 29 No. 1

సంపాదకవర్గం :

**రామ హనుమంత మల్లిరెడ్డి**

ముఖచిత్రం :

**రామ హనుమంత మల్లిరెడ్డి**

website : www.austintelugu.org

facebook : https://www.facebook.com/teluguculturalassociationaustin

**Telugu Cultural Association, Austin**

**తెలుగు సాంస్కృతిక సంఘం, ఆస్టిన్**

మీరు మెచ్చిన, మీకు నచ్చిన సాంస్కృతిక సంఘం - సభ్యులుగా చేరండి, చేర్పించండి

# LEADERSHIP TEAM



**Ram H Malli Reddy**
President




**Brahmendra Lakku**
Secretary



**Srinivasa Battula**
Treasurer



**Greeshma Nissankala**
Cultural & Event Management



**Srinivas Byrapaneni**
Membership & Technology



**Venkat Sadineni**
Finance & Sponsorship



**Kishore Pamu**
Logistics & Food



**Ravi Burujula**
Board of Director



**Venkat Shiva Namala**
Board of Director



**Venkatram Reddy Vumma**
Board of Director

# సంపాదకీయం

**ముందుగా** ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికీ తెలుగు సాంస్కృతిక సంఘము, ఆస్టిన్ తరపున మరియు తెలుగువాణి సంపాదకవర్గం తరపున దసరా మరియు దీపావళి శుభాకాంక్షలు.

తెలుగు కళారంగానికి, భాషకి, సంస్కృతికి ఎన్నో సేవలనందించిన మరియు సేవలనందిస్తున్న దిగ్గజాలందరికి నమస్సుమాంజలులు. తెలుగువాణి - 2019 సంపాదకీయం ద్వారా వారిని తలుచుకొని, ఈ సంచికను వారికి అంకితం చేస్తున్నాము.

తెలుగు మన మాతృభాష. తెలుగును మరచిపోతే అమ్మను మరచిపోయినట్లే. "మన తెలుగుభాష మరియు సంస్కృతిని మన భావితరాలకు తెలియచేయాలి" అనే సత్సంకల్పంతో, మన ఆస్టిన్ నగరంలో తెలుగు సాంస్కృతిక సంఘము, ఆస్టిన్ స్థాపించబడినది. గత 28 సంవత్సరాలుగా ఎన్నో సాంస్కృతిక కార్యక్రమాలే కాకుండా మన తెలుగు భాషాభివృద్ధికి "తెలుగువాణి" రూపంలో మన తెలుగు సాంస్కృతిక సంఘము, ఆస్టిన్ ఎంతో కృషి చేస్తోంది అని చెప్పడంలో అతిశయోక్తి లేదు.

తెలుగదేల యన్న దేశంబు తెలుగేను
తెలుగు వల్లభుండ తెలుగొకండ
యెల్ల నృపులు గొలువ యెరుగవే బాసాడి
దేశ భాషలందు తెలుగు లెస్స

"దేశ భాష లందు తెలుగు లెస్స" అన్నారు మన పెద్దలు. ఇప్పుడు మన తెలుగువాళ్ళు ప్రపంచమంతా విస్తరించి, "ప్రపంచ భాషలందు తెలుగు లెస్స" అని అందరూ గర్వపడేలా చేస్తున్నారు. వారందరికీ మా నమస్కారములు.

మా విన్నపమును మన్నించి ఈ సంచిక కోసం వారి కవితలను, పద్యాలను మాకు పంపి, ఈ తెలుగువాణి ప్రచురణలో పాలుపంచుకున్న ప్రతి తెలుగు భాషాభిమానికీ మా హృదయపూర్వక కృతజ్ఞతలు.

ఎంతో ప్రాచీనమైన, మహోన్నతమైన మన తెలుగుభాషకు, తెలుగు సంస్కృతికి సేవలు చేస్తూ, తెలుగు జాతి కీర్తిని విశ్వవ్యాప్తం చేస్తున్న ఎందరో మహానుభావులకు పాదాభివందనము చేస్తూ చక్కని కథలు, పద్యాలు, సూక్తులతో ముస్తాబైన ఈ తెలుగువాణి - 2019ని చదివి, చదివించి ఆనందించండి. ఈ పుస్తకంలో ఏమన్నా దోషములుంటే, పెద్ద మనస్సుతో మన్నించవలెనని కోరుకొంటున్నాను.



మీ భవదీయుడు

**రామ హనుమంత మల్లిరెడ్డి**

# విషయసూచిక


1. అధ్యక్షుడి సందేశం ............ 5
2. పానుగంటి వారి 'సాక్షి' విన్యాసాలు ............ 6
3. నా తెలుగు ............ 10
4. దేవులపల్లివారికో నూలుపోగు ............ 10
5. జన్మ సార్థకతను చేసుకుందాం! ............ 12
6. మల్లెల మాల ............ 13
7. యాద్గిరిగాని ముచ్చట్లు - 1 ............ 15
8. చిరకాలపు చిరుకోరిక! ............ 18
9. ఆరోగ్యప్రదాత - ఆదిత్య భగవానుడు ............ 20
10. దశావతారములు ............ 22
11. యాద్గిరిగాని ముచ్చట్లు - 2 ............ 24
12. మారాలి! మారాలి! మనమంతా మారాలి! ............ 26
13. భక్తి - శక్తి ............ 28
14. సరస్వతీ నమస్తుభ్యం ............ 30
15. TCA చిత్రాలు ............ 33

# అధ్యక్షుడి సందేశం

ఆస్టిన్ తెలుగు సాంస్కృతిక సంఘ కుటుంబ సభ్యులందరికి మరియు గ్రేటర్ ఆస్టిన్‌లో నివసిస్తున్న తెలుగు ప్రజలందరికి నా నమస్కారములు. మన సంఘంలో గత 3 సంవత్సరాలుగా వివిధ బాధ్యతలు నిర్వహించడానికి మరియు సాంస్కృతిక, సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణకు నాయకత్వం వహించడానికి అవకాశం ఇచ్చి సహకరించిన తెలుగు వారందరికీ నా హృదయపూర్వక ధన్యవాదములు మరియు కృతజ్ఞతలు.

ఆస్టిన్ తెలుగు సాంస్కృతిక సంఘపుటధ్యక్షునిగా ఈ సంవత్సరం ఎన్నో కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. “యత్ర నార్యస్తు పూజ్యంతే, రమంతే తత్ర దేవతాః”. ఎక్కడ ఆడవారిని గౌరవిస్తామో అక్కడ దేవతలు సంతోషంగా ఉంటారు అని మన పూర్వీకులు మహిళలకు, మహిళాభ్యుదయానికి పెద్ద పీట వేసారు. ఇంట్లో ప్రేమ, ఆప్యాయతలను పంచివ్వడంతో పాటు, ఏ రంగంలో అయినా రాణించగలం, ఏదైనా సాధించగలం అని నిరూపించుతున్న ఆడపడుచుల కోసం మహిళాదినోత్సవం ఘనంగా చేసుకోవడం జరిగింది.

తెలుగు నూతన సంవత్సరం మొదలయ్యేది ఉగాది రోజు నుండి. అలాగే శ్రీరామచంద్రుని పుట్టిన రోజును శ్రీరామ నవమిగా జరుపుకొంటాము. ఈ సంత్సరం ఉగాది పచ్చడి తింటూ, పానకం తాగుతూ, మన తెలుగు వాళ్ళము అందరమూ కలిసి అంగరంగ వైభవంగా ఉగాది మరియు శ్రీరామ నవమి వేడుకలను జరుపుకొన్నాము.

ఎందరో మహాత్ముల ప్రాణ త్యాగమే స్వాతంత్ర్యం. వారందిరిని తలచుకొంటూ భారత దేశ స్వాతంత్ర దినోత్సవాన్ని సగర్వంగా జరుపుకొన్నాము. అదేవిధంగా స్థానిక దేవాలయాల సహకారంతో సంక్రాంతి, బతుకమ్మ, దసరా మరియు దీపావళి పండుగలు ఘనంగా చేసుకోవడం జరిగింది. అంతే కాక, ఈ సంవత్సరం ఆస్టిన్లో మొట్టమొదటి సరిగా ఇద్దరు యువ అవధానులతో ద్విగళ అష్టావధానమును కూడా జరుపుకొంటున్నాము.

“ఆటలు ఆరోగ్యానికి సోపానాలు”. అందుకోసం సంవత్సరం పొడవునా రకరకాల క్రీడలైన వాలీబాల్, మహిళలకు త్రో బాల్, పిల్లలకు స్పెల్లింగ్ బీ, చెస్ విజయవంతగా నిర్వహించాము. అలాగే ఇమ్మిగ్రేషన్ సెమినార్ నిర్వహించి నిపుణులచేత సూచనలు, సలహాలు ఇప్పించడం జరిగింది.

తెలుగు భాష, సంస్కృతి, సాహిత్యం, సేవ ప్రధానాంశములుగా, మన ఆస్టిన్ తెలుగు సాంస్కృతిక సంఘము గత 28 సంవత్సరాలుగా పనిచేస్తోంది. మీ సహకారంతో ఇలాగే చిరకాలం కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకొంటూ, నాకు సేవ చేసే అవకాశాన్ని ఇచ్చినందుకు మరొకసారి మీకందరికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు..



మీ విధేయుడు

**రామ హనుమంత మల్లిరెడ్డి**

అధ్యక్షుడు, తెలుగు సాంస్కృతిక సంఘం 2019

# పానుగంటి వారి 'సాక్షి' విన్యాసాలు

- ఆకొండి వెంకటలక్ష్మి

**"ఆహా!** మనుష్యచర్యలెంత విరుద్ధముగ మారిపోయినవి! ముద్దులో ముక్కూడబీకుటా, కౌగిలింతలో గొంతుకోత, ప్రకృతి ఎంత తలక్రిందులయినట్లున్నది!అమృతమేదో హాలాహలమేదో, పూలబంతి ఏదో తుపాకీ గుండు ఏదో, నమస్కారమేదో నెత్తిపెట్టేదో, మంచి ఏదో చెడు ఏదో, మిత్రుడెవరో శత్రువెవరో, స్వర్గమేదో నరకమేదో, పరమేశ్వరుడెవడో బ్రహ్మరాక్షసుడెవడో భేదమంతయు నశించినది కదా!"

1920, 30లలో, నాటి సంఘస్థితిగతులను గురించీ, నాటి కొందఱు వ్యక్తుల కపట ప్రవర్తనను గూర్చీ సాక్షి వ్యాసాలలో వచ్చిన ఘాటు విమర్శ ఇది. ఈనాటి మీడియావారు సమాజం మీద చేస్తున్న వ్యంగ్య వ్యాఖ్యానాలనునాడు తమ హాస్య వ్యంగ్య వ్యాసాల ద్వారా కుప్పించి పదుగురినీ మెప్పించిన పానుగంటి లక్ష్మీనరసింహారావు గారికి శిరసు వంచి పాదాభివందనాలు.

పానుగంటివారి జీవిత కాలం 1865-1940 సంవత్సరముల మధ్యకాలం ఆయన సాక్షివ్యాసాలను 1920 నుంచీ 1933 వరకూ వ్రాసారు. ఆసమయం భారతదేశానికి సంధియుగం లాంటిది - అంటే పాశ్చాత్య భాష, సంస్కృతులకు లోనవడం, అలాగని ప్రాచీన సంప్రదాయాలను వీడలేకపోవడం, ధర్మాధర్మాలూ, న్యాయా న్యాయాలమధ్య సంఘర్షణలూ. ఇటువంటి సమయంలో కనిపిస్తున్న అవాంఛనీయ మార్పులనూ, సంఘంలో ఎప్పటినుంచో పాతుకు పోయి ఉన్న మూఢనమ్మకాలనూ వాడిగా వేడిగా విమర్శించి సమాజానికి మార్గదర్శకులయ్యారు.

*"వారి శైలి చురకత్తి కొసను మల్లెదండను వేలాడదీసినట్లుంటుంది."*

ఈ వ్యాసాల ప్రారంభంలో, రచయిత ముందుగా 'సాక్షి' అనే ఒక కల్పిత సంఘాన్ని స్థాపిస్తారు. ఆయన దానికొక కారణం చెబుతారు ప్రత్యేక 'రాజకీయ దండనం' అంటే చట్టపరమైన శిక్షమాత్రమే నేరాలను అణగద్రొక్కలేదు, దానికి తోడుగా 'సంఘ శిక్ష' కూడా ఉండాలి. అంటే నేరగాడితో ఎవరూ జోక్యం పెట్టుకోకపోవడం, అటువంటివాణ్ణి సభలోకి రానీయకపోవడం, గౌరవించకపోవడం. పది సంవత్సరాల కఠిన జైలు శిక్ష కంటే పదిమంది కలిసిన సంఘం వాళ్ళ నేరాన్ని ఆపడంలో బలవత్తరంగా ఉంటుంది. చట్టానికి అందని నేరాలను గురించి వెల్లడించడం సాక్షి ఉద్దేశం. వాటి స్వభావాలను వివరించడం, వాటివల్ల సంఘానికి కలిగే చెడును స్పష్టం చెయ్యడం, వాటిమీద ప్రజలకు అసహ్యం కలిగించడం ఈ సంఘం ఉద్దేశం.

ఇక ఈసంఘంలో చర్చింపని విషయమంటూ లేదు, చరిత్ర, మతం, శాస్త్రాలు, ఆరోగ్యం, కవిత్వాభిరుచి, విద్యాభివృద్ధి సాధనాలు, సంఘ దురాచారాలు, దేశభక్తి, స్త్రీపురుష వేషభాషలు నాటి తెలుగుభాష స్థితిగతులు, నాటక ప్రదర్శనలు - ఇలా మహాభారతంలో లాగ ఈ వ్యాస సంపుటాల్లో లేనివిషయమంటూ లేదు. అందుకే శ్రీ మధునాపంతుల సత్యనారాయణ శాస్త్రిగారు వీటిని 'అధునాతన కాలమున తెలుగువారికి బృహత్సంహితలు' అని ప్రశంసించారు.

ఊహాజనితమైన ఈ సంఘములో ఐదుగురు సభ్యులుంటారు. వీరి బాహ్యరూపాలనూ, మనస్తత్వాలనూ చాలా హాస్యంగా వర్ణిస్తారు రచయిత. వీరిలో మొదటివాడు కాలాచార్యులు. ఇతని తల పెద్దది. కళ్ళు, ముఖము. మొరిగినట్లుండేదట. ప్రాణాలమీద తీపితో ఏ కాంతా ఇతన్ని వలచుటకు సాహసింపలేదు కాబోలు బ్రహ్మచారిగా ఉన్నాడుట. మంచివాడు. చదువుకున్నవాడు. రెండవవాడు జంఘాలశాస్త్రి. ఇతడు ఆరడుగుల ఎత్తు గలవాడు. కాలి నడకనే దేశమంతా తిరిగినవాడు. ఎన్నో విషయాలు తెలిసినవాడు, వాచాలుడు. మూడవవాడు వాణీదాసుడు. ఎడమచేయి వాటం గలవాడు, భయస్తుడు, సోమరి, అసూయాపరుడు. కవిత్వంలో

తనని మించినవాడు లేడనుకుంటాడు. నాల్గవవాడు బొర్రయ్య శెట్టి, వ్యాపారంలో బాగా గణించినవాడు, కానీ తామర జబ్బుతో బాధపడుతూ ఉంటాడు. ఇక ఐదవ సభ్యుడు సాక్షి. ఇతడు రచయిత అనుకోవచ్చు. ఇతడు అన్నీ తెలిసినవాడు. నాటి సమాజ స్థితిగతులకూ, తమసంఘంలో వాటిపై వచ్చే వ్యాఖ్యానాలకూ ప్రత్యేక సాక్షిగా మనకు తెలియజేసేడనుకోవచ్చు.

రచయిత తాను ఏర్పరచిన కల్పిత సంఘానికి 'సాక్షి' అని పేరు పెట్టుకున్నారు. ఈ సంఘాన్నుద్దేశించి జంఘాలశాస్త్రి ఇచ్చిన ఉపన్యాసాలనూ, సంఘానికి వచ్చే ఊహాజనిత లేఖలనూ వ్యాసాలుగా రచించి విన్యాసాలు చేసారు నరసింహారావుగారు. గురజాడవారు గిరీశాన్ని చిరంజీవిని చేస్తే, వీరు జంఘాలశాస్త్రిని చిరంజీవిని చేసారు. అసలు వ్యాస ప్రక్రియకే ఒక అపూర్వమైన సాహిత్య గౌరవాన్ని తెచ్చిపెట్టారు. ఎందుకంటే, వీరి శైలి ఒక విలక్షణమైనది. ఇది వచనంలో వ్రాయబడిన కవిత్వం. వారి మాటల్లోనే "ఎక్కడ రసముంటుందో అక్కడ కవిత్వముంటుంది" అలా గద్యంలో కవిత్వాన్ని పండించారు. అందుకే ఈయనను 'కవిశేఖర పానుగంటి లక్ష్మీనరసింహారావు' అనే వారు. ఈవ్యాసాలు అంత విస్తృతి పొందడానికి శైలి ఒక్కటే కారణం కాదు, రచయితకు సమాజాన్ని సరియైన దారిలో నడిపించాలన్న ఆశయం. తెలుగు భాషాసాహిత్యాల పట్ల ఒక నిబద్ధత కూడాముఖ్య కారణాలు. ఆనాడు ఈ వ్యాసాలు అశేష ప్రజానీకాన్ని, యువతను సైతం ఆకర్షించాయి. పానుగంటే సాక్షి, సాక్షే పానుగంటి అనిపించాయి. వాటిని తొలుత పిఠాపురం మహారాజావారు ముద్రించి ప్రచారం చేసారు, తరువాత వావిళ్ళ ప్రెస్‌వారు ఆరు సంపుటాలుగా ప్రచురించారు, అటుపైన ఒక్క అక్షరం కూడా పొల్లుపోకుండా మూడుసంపుటాలుగా ప్రచురింపబడ్డాయి.

సాక్షివ్యాసాల శైలీవిన్యాసమాధుర్యాలకు మచ్చుతునకలనిక్కడ పొందుపరుస్తున్నాను. ఆరోజుల్లో నాటకాలలో పాటలూ పద్యాలూ ఎక్కువగా ఉండేవి. వాటిల్లో అసందర్భంగానూ, అనౌచిత్యంగానూ ఉండేవాటిని జంఘాలశాస్త్రి ఇలా దూషించేడు – "వంటయింటిలోనికి పోయి మన భార్యలతో ఎప్పుడైనా బీరకాయనే ..... కూరచేయవే ...... సరిగమగరి బీరకాయనే రవపులుసు చేయవే" అని సాయంతన పాక సామగ్రి సందర్భమును సంగీతములో వెల్లడించి యుంటిమా? అట్లే చేసియుండిన యెడల మన ఇరుగు పొరుగువారు మన చేతులు కాళ్ళు గట్టి, తలలు నున్నగా గొరిగించి నిమ్మకాయ పులుసుతో రుద్ది, బెత్తముచే మోది యున్మత్తశాలలకు పంపి యుండరా? అజ్ఞాన స్వరూపమగు గ్రుడ్డయినను కడుపునొప్పి రాగ క్యారు క్యారున యేడ్చునుగాని సరళీస్వరమున పాడునా? పొయ్యి అలుకుచుండగ దేలుచే కుట్టబడిన వనిత మొర్రో మొర్రో యని యేడ్చునుగాని ముఖారి పాడి తాండవించునా? కన్న కొడుకు మరణింప తల్లి తల కొట్టుకొని యేడ్చి యేడ్చి కొయ్యబారి పోవలసినదే గాని యుత్కంఠమున పాడిపాడి ముక్తాయించునా? దూడ చచ్చిన యావు కూడ కంట నీరు పెట్టుకుని, యంబా యని యఱచునే, మనమంతకంటె నధమస్థితిలోనున్నామా? ఏమి ప్రారబ్ధము పట్టినది!

దేశంలో తరతరాలుగా వస్తున్న బట్టలనేత గురించి రచయిత బాగా వ్రాసారు, చాలా సన్నటి నూలును నేసి, యంత్రాలు చెయ్యలేని అందమైన వస్త్రాలను తయారుచేసే మనవారి నేర్పును ఆయన ఎన్నో వాక్యాలలో ప్రశంసించేరు. ప్రజలను ఇల ప్రశ్నిస్తారు :

"ఇప్పుడైనను కన్ను తెరవరా? స్వదేశ పరిశ్రమ అనే విద్యను సంరక్షించరా? మీధనము మీలోనుండునట్లు చేసికొనరా?" ఇప్పుడు మనం అంటున్న "మేక్ ఇన్ ఇండియా" అనే వాక్యం దానికి ప్రతిధ్వని.

ఆరోజుల్లో ఎక్కడ చూసినా దేశభక్తులే కనిపించేవారు. కానీ తల్లిదండ్రులనూ, కుటుంబాన్నీ వదలి కేవలం ప్రదర్శన కోసం, స్వార్థం కోసం దేశసేవను జపించడం సమంజసం కాదంటారు రచయిత. అటువంటివారి గురించి "బజారులో దేశభక్తులు, ఇంట్లో దేశభక్తులు, బయట దేశభక్తులు,వాకిట్లో దేశభక్తులు, రైలుస్టేషన్లో దేశభక్తులు, నేల ఈనినట్లిందరు దేశభక్తులున్న మనదేశమునకింక కొఱత ఏమి? దురవస్థ ఏమి? ఏమియు లేదు. ఇదియే స్వతంత్ర రాజ్యము, ఇదియే స్వర్గము." అని వ్యంగ్యపు చెణుకులు విసిరారు.

ఆ రోజుల్లో, ఆంధ్ర రాష్ట్రంలో మితిమీరుతున్న ఆంగ్లభాషా వ్యామోహాన్ని గురించీ, ఆంధ్రభాష పట్ల నిర్లక్ష్యం గురించీ పానుగంటివారు అన్న ఈ మాటలు తెలుగువారికి చిరస్మరణీయాలు:

"మ్యావుమని కూయలేని పిల్లి ఎచటనైన నున్నదా? ఈత రాని కప్ప ఏదేశమందైన నున్నదా? పుట్టగానే క్యారుమన లేని బిడ్డ చచ్చినదనుటకు ఏమైన సందేహమా? ఆంధ్రదేశమున పుట్టిన పక్షులైన ననవరత శ్రవణమున నాంధ్రమున మాటలాడుచుండగా, అయ్యో మనుజుడే, అంత మనుజుడే, ఆంధ్ర మాతాపితలకు పుట్టినవాడే, ఆంధ్ర దేశీయ వాయు నీరాహార పారణమొనర్చినవాడే, అధమాధమమాఱు సంవత్సరముల ఈడు వరకైన నాంధ్రమున మాటలాడినవాడే, ఆంగ్లేయభాష నభ్యసించినంత మాత్రమున నాంధ్రమున మాటలాడ లేకుండునా!" – ఎంత శక్తి సంభరితాలైన వాక్యాలు!

ఇక, ఆనాడు కూడా ఉన్న కపట వేదాంతుల గురించి పానుగంటి ఇలా అన్నారు : "ఆహా! ప్రపంచ వైఖరి ఎట్లున్నది! ఎక్కడ జూచిన మోసము! ఇంద్రజాలం! మత వేదాంతములలో నవి మరింత ప్రబలుచున్నవి. ఏ విషయములలో కేవలము సత్యము, అంతర పారిశుధ్యము నావశ్యకములో వానియందే గనుకట్టు, గారడీ కడు నధికముగా నున్నవి, మెడలో రుద్రాక్షలు! మదిలో మదిరాక్షులు! వాదనమున బ్రహ్మసూత్రం పారాయణము! మదిలో మకరికా పత్రలేఖనము! పగలు పరిశుద్ధ భస్మ రేఖాలంకారము! రాత్రి ప్రమదాలాక్షా రసాలంకారము!" ఇలా సాగుతుంది వారి రచనా ప్రవాహం!

అందుకే వీరి రచనలు "గిల్లుతాయి, మన చర్మం దళసరి అనిపిస్తే రక్కుతాయి." అంచేత పానుగంటివారి వ్యాసం "ఛాందసులకు లక్ష్మీనృసింహస్వప్నం" అంటారు.

ఇక నాటి స్త్రీల మారుతున్న కేశాలంకరణ గురించీ, వస్త్ర ధారణ గురించీ జంఘాలశాస్త్రి ఉపన్యాసాల ద్వారా పానుగంటి వారు చాలా విమర్శలు చేసారు. అయితే ఆయన పురుషుల్ని కూడా విడిచిపెట్టలేదు. తిక్కమాంబ అనే స్త్రీ సాక్షికి లేఖ వ్రాసినట్టుగా ఇలా వెక్కిరించారు : మగువలము, అబలలము, అజ్ఞానువర్తలము, ననురాగయుక్తలము ఐన మమ్ము జంఘాలశాస్త్రి మా వేసములకై, మా యుపన్యాసములకై, మా సభలకై, మా నూతనాచారములకై బాగుగ పరిహసించినాడని మీ మగవారెల్లరూ కులుకుచున్నారు కాబోలు, చేతి చాటున చిఱునగవులొలుకుచున్నారు కాబోలు, ఆహా! మీ మగవారికెన్నటికినీ బుద్ధి రాదుకదా, కాంతలనొనర్చిన నింద మీ కర్ణములకు గానసేవ కదా! ఎట్లు! ఎట్లు! మా జడచుట్టలనెంత చమత్కారముగ నధిక్షేపించితిరి! మీ కత్తిరింపు బుర్రలమాట మరిచిపోయితిరి కాబోలు? మీరు పూర్వాచార పరాయణులు కాబోలు. గోష్పాదమంత పిలక మీలో నొక్కడికైన నున్నదా? మేము మిమ్మనుకరించునెడ మాకు పదునాలుగేండ్లలో మీసాలు వచ్చునా? ఆఁ! మరి పరిపాపటలు, పక్క పాపటలు, వాలు పాపటలు తీసుకుని నున్నగా నీచెంప నాచెంప దువ్వుకుని వేజలైనుతో ముంగురులు వంగచేసికొని, కొత్త పెండ్లికూతులకంటే నెక్కువగా నాలుగు సార్లు సింగారించుకొను మీకేమి వచ్చినది? పనికిమాలిన మాటలా? పనికిరాని మాటలా? మేము మా జడ చుట్టలలో కాగితపు పూలుంచకూడదు, మరి మీ నోట్లో పొగచుట్ట మాటేమిటి?మా కాగితపు పూవులు మీకు దుర్గంధములు, మీ పొగ చుట్టలు సుగంధములు కాబోలు! మేము మా ముక్కులకున్న అడ్డబాసలను తీసివైచితిమి సరే, మరి మీరు ముక్కున దట్టించుచున్న ముక్కుపొడుల మాటేమి? మఱియొక విషయము –

"మీలోని విధురులు ద్వితీయ, తృతీయ, చతుర్థ వివాహములు చేసుకొనుచున్నారు. మాలోని వితంతువులు విధి లేనప్పుడు పునర్వివాహము చేసుకొనుచున్నారు. కాని ఒక్క భేదమున్నది – పిల్లలను గన్న తరువాత మాత్రం మాలోని ఎంత తక్కువ వయసున్న వితంతువు కూడా తిరిగి యొక భర్తనుగట్టుకొనుచుండుటలేదు. మీరు మాత్రం నేడవసారి పేళ్ళిపీటలమీదకు సిద్ధమగుచున్నారే."

ఇలా పురుషులను కూడా ఎన్నివిధాలపరిహసించవచ్చునో, అన్ని విధాలా పరిహసించారు. వాళ్ళలో నాడున్న దుర్వ్యసనాలను దుయ్య బట్టారు.

ఇలా ఎన్నో విషయాల మీద సాగిన పానుగంటి లక్ష్మీనరసింహారావుగారి రచనాప్రవాహం సజీవమైనది. కవుల ప్రాశస్త్యం గురించిన వ్యాసం లోకవిని వర్ణిస్తూ ఆయన అన్న మాటలు –

*"సమయానుసార సర్వతోముఖ సమ్మోహినీకరణసరస్వతీమూర్తి"* వారి వ్యాసాలకు ముమ్మూర్తులా అద్దం పడతాయి. ✤



13276, RESEARCH BLVD
SUIT 202, AUSTIN
TX, 78750

(512) 766 5829
austin@mytaxfiler.com
WWW.MYTAXFILER.COM

MY TAX FILER
TAX PLANNING | TAX FILING | REPRESENTATION

profit form return income pay payment business tax taxation refund finance symbol

Guru Dorsala M.B.A
EA - Admitted to Practice before the IRS

- Tax Preparation & Planning
  - Individual
  - Business
  - Multi States Tax Filing
- All other business services (Bookkeeping, Payroll)
- Foriegn Complaince (FBAR, FATCA, 5471, etc)
- ITIN & Certifying Acceptance Agent Services
- India Tax Service and Repatriation
- Notary Services

IRS e-file | IRS CERTIFIED ACCEPTANCE AGENT | Inc. 5000 | BBB ACCREDITED BUSINESS

@FilerTax
@mytaxfiler


**మంచి మాట**

భవిష్యత్తు గురించి ఎక్కువ ఆలోచించేవారికి భయం ఉంటుంది.
గతం గురించి ఎక్కువ ఆలోచించేవారికి బాధ ఉంటుంది.
వర్తమానంలో జీవించేవారికి ఆనందం ఉంటుంది.

కవిత

# నా తెలుగు

- దేవకీనందన్

రాయలవారి రాణీవాసపు రాయంచ నా తెలుగు
అమృతధార అముక్తమాల్యద ఆ వెలుగు
అష్టదిగ్గజాల అసమాన ప్రతిభ నా తెలుగు
అల్లసానివారి అల్లిక జిగిబిగి ఆ వెలుగు

కవిత్రయమందించిన కల్పవృక్షము నా తెలుగు
బమ్మెరపోతన భాగవత పరిమ ఆ వెలుగు
శ్రీనాధ కవీంద్రుని రసరమ్య కవనమే నా తెలుగు
కంచెర్ల గోపన్న భక్తి పారవశ్యమే ఆ వెలుగు

విశ్వనాధుని కిన్నెరసాని వంపులే నా తెలుగు
నాణ్యమైన నండూరి యెంకి తలపులే ఆ వెలుగు
అన్నమయ్య కీర్తనల అమృత భాండమే నా తెలుగు
వేమన శతకాలు, క్షేత్రయ్య పదాలు
త్యాగయ్య కృతులే ఆ వెలుగు

మొల్ల రామాయణపు రసజ్ఞత నా తెలుగు
కల్లాకపటమెరుగని జానపదుల జావళీలే ఆ వెలుగు
మాధవీలతానికుంజ మలయమారుతమే నా తెలుగు
మధుర రసానుభూతుల మకరంద సారమే ఆ వెలుగు

తిరుపతి వెంకట కవుల 'అవధానమే' నా తెలుగు
దేవులపల్లివారి భావుకత ఆ వెలుగు
గురజాడ ముత్యాలసరాల మాధుర్యమే నా తెలుగు
కందుకూరి కావ్య రచనలు, శ్రీశ్రీ ప్రస్థానం ఆ వెలుగు ✤

కవిత

# దేవులపల్లి వారికో నూలుపోగు

- వడ్డమాను వెంకట శివరాం

ఇంకెవ్వరి కలము నుండి జాలువారిట్టి
ఆపాత మధుర భావ రసఝరి

ఋణపడుమా ఓ చైత్రమా
నీ సోయగంబుల్ శతాధికంబుగా జేసి
ఋతువులలో అగ్రతాంబూలమిచ్చిన మా కృష్ణుడికి

మావి చిగురులు మేసిన ఓ కోయిలా
ప్రణమిల్లుమా మా భావ కవిరాజుకి
ప్రకృతి సంగీతసామ్రాజ్ఞిగా నిను
చిరస్థాయిగా నిలిపినందుకు

నీ పాటలు వినినంతనే ...
మనసున మల్లెల మాలలూగవా ?
దవ్వున వేణుగానము వినిపించింతనే ...
నీ భావ కవితా ఉఛ్వాస నిశ్వాసములే వేణుగానమాయెనని
మాకు తెలుసులే

ఎచ్చోట కనగలమిట్టి పద లాలిత్య సమావేశముల్ ...
మధుర పద బంధముల్ ... ప్రకృతి రామణీయకతల్

ఎచ్చోట వినగలమిట్టి కలకూజిత రావముల్ ...
సామవేదానికి ప్రకృతి చెప్పిన భాష్యమున్

ఏ గగనసీమల కేగినావో ... ఎందున్నావో
మా ఈ హృదయాంజలి గైకొని కృతార్థుల చేయుమా
నవ పల్లవ కోమల కావ్య కన్యకా విధాతా ✤




***With Best Compliments From :***



***Dr. Praveen Sampath Family***

కవిత

# జన్మ సార్థకతను చేసుకుందాం!

- కందుకూరి జగన్నాథచారి

నీతి.... నీతి అంటే! మానవ నీతి!
మానవులకే నీతి!
మానవ మనుగడకై నీతి!....
మరి....
పశుపక్ష్యాదులు... జంతుజాలాలకు
ఇతర సకల చరాచర జీవరాసులకు....
అవసరం లేదా!....
ఎందుకని? ఏమిటి వ్యత్యాసం?....
అదే! పరాత్పరుడు మానవాళికిచ్చిన వరం....
మేధస్సు, వివేకం - వివేచనా శక్తి
యితర జీవులలో లేనిది!
మనలోనే కలది!!
కోటి జన్మల పుణ్యఫలం!
మానవ జన్మ ప్రతిఫలం....
నరుడూ - నారాయణుడూ
జీవాత్మా - పరమాత్మా
విభిన్నం చేయలేని అభిన్నం!....
భిన్నత్వంలో ఏకత్వం....!
ఏకత్వంలో భిన్నత్వం....
అదే దైవత్వం....
ఎంతటి మహోన్నతం....! మానవ జీవితం....!!
వివేకం - విచక్షణలేని, జంతు జాలాన్ని పరికిద్దాం....
మనకు తెలుసు...
పక్షులతో ప్రయోజనం....
జంతువులతో ప్రయోజనం....
చెట్లతో ప్రయోజనం....
పుట్టలతో ప్రయోజనం....
పాములతో ప్రయోజనం....
క్రిమి కీటకాలతో ప్రయోజనం....
పర్యావరణతో ప్రయోజనం....
బ్రతికినప్పుడూ ప్రయోజనం....
మరణించాకా ప్రయోజనం....
త్యాగమయం వాటి జీవితం....
కానీ మనం!
మానవత్వానికి అర్థం! నీతికి పర్యాయపదం!! గ్రహిస్తున్నామా?
ఆచరిస్తున్నామా?....
మన మేధస్సు.... ఎనలేని పరిజ్ఞానం....
సృష్టికి - ప్రతి సృష్టి చేయగలం....
పాపం.... పుణ్యం
తప్పూ.... ఒప్పూ
అన్నీ తెలిసీ.... ఆచరణలో శూన్యం.....!
భౌతిక సుఖాలకు లొంగి....
నైతిక విలువలు కుంగి
ధనార్జనే ధ్యేయంగా....
పాప పంకిల జీవితం పాటిస్తూ....
మనలోని దైవత్వాన్ని చంపేస్తూ....
దైవాన్నే అధిగమిస్తూ....

అహంభావంతో... అహంకారంతో....
అధోగతి పాలౌతున్నాం....
సంసార కూపంలో కొట్టుకుంటున్నాం!
జీవితాన్ని నెట్టుకొస్తున్నాం....!!
సంపాదనంటే ఆధ్యాత్మిక సంపదనీ....
మానవత్వం అంటే మంచితనమనీ....
నీతి అంటే మానవహితమనీ....
ప్రపంచమంటే కేవలం కంటికి కనిపించేదే కాదనీ....
ప్రపంచమంటే ఆధ్యాత్మి ప్రపంచమనీ....
శరీరం వేరు... ఆత్మ వేరనీ
శరీరం నశించినా.... ఆత్మ నశించదనీ
ఆత్మదర్శనం వినా....
భగవద్ ప్రాప్తి కలుగదనీ....
గ్రహించలేని కళ్ళున్న అంధులం....
ఈ జన్మలో గ్రహించకుంటే....
మరో జన్మ దుర్లభం....
పాపమైనా - పుణ్యమైనా
మంచైనా - చెడైనా
జన్మ - జన్మలకూ నీడవలె,
మన వెంటే వస్తాయ్.... వెన్నంటే వుంటాయ్!
చేసుకున్నవారికి.... చేసుకున్నంత
వెంటాడుతూనే వుంటాయ్ ఇది సత్యం.
"యద్భావం తద్భవతి"
యిప్పటికైనా కళ్ళు తెరుద్దాం!
మానవత్వంతో మసలుకొందాం!!
పాప ప్రక్షాళన చేసుకుందాం!!!
పరమేశ్వరుని ప్రార్థించుకుందాం!!!!
జన్మ సార్థకతను చేసుకొందాం....

కవిత

# మల్లెలమాల

- మలేకార్ నాగజ్యోతి

తెల్లని మంచులా విరబూసిన
కుసుమం పాలు తేనియలు
సరిచూసి సేవించి మంచితనానికి
నిండుదనానికి ప్రతీక అయిన
రాజహంసలా పరిమళాలను
వెదజల్లే ఓ సోయగం తన సొగసును
పరిచింది తీగపై జాలువారి
శివుని చెంతకు చేరి జన్మధన్యం
చేసుకోవాలని పసిమొగ్గలు
పూరేకులు విచ్చుకుంటూ
కోడెనాగు వంటి ఓ సుందరాంగి
వాలుజడను చేరినవేళ తన దర్పాన్ని
ప్రదర్శించిన బొండుమల్లెలు నిరీక్షిస్తున్న
మదిని కోరుతూ తన సఖిని చేరాలని
ఆర్ద్రతతో అలరారే మల్లెలు పూవు
పూవు దారంతో సంధించుకుని మల్లెలమాలయై
ఆరాధకులకు సృష్టికర్తలకు
మెడలో ఆసీనం కావాలని తన
పూర్వజన్మ సుకృతంగా మది
పులకించి పోతోంది మందహాసంతో
ఓ మల్లెలమాల


MATH
ENGLISH
ABACUS
G.K.
AFTER SCHOOL PROGRAMS..
bestbrains
LEARNING CENTERS
www.bestbrains.com
Avery Ranch
Great Hills
Leander
Round Rock


KP Indian Grocery
KP
IndianGrocery
1212W Parmer Ln, Austin,
TX 78727
Phone : 512-833-6222

# యాద్గిరిగాని ముచ్చట్లు

1

– ఎస్.వి. ప్రసాద్

**ఏంది** సార్ చానా బిజీగున్నట్టున్రు. ఇయ్యాల రేపు జర్రంతబి అవుపిస్తలేరు. ఏందో చానా పన్ల దిక్కెంచి పరేషాన్లున్నట్టున్రు.

ఏమీ లేదు కాస్త పనిలో మునిగి ఈ మధ్య కాస్త లేటుగా వస్తున్నాను ఆఫీసు నుంచి, అందుకే నీకు కనిపించలేదేమో. ప్రస్తుతం ఏం పనేం చేయడంలేదు, ఊరికే న్యూస్ పేపర్ చదువుతూ వున్నాను. చాలా దారుణమైన వార్త – ఇద్దరు ఇరవైఏళ్ళ నవదంపతులను దారుణంగా నరికి చంపారు ఢిల్లీకి దగ్గర ఒక్క వూర్లో, వాళ్ళిద్దరివి వేర్వేరు కులాలని. ప్చ్... ఏంటో ఎప్పుడు ఈ పరిస్థితులు మారతాయో భారతదేశంలో.

దీన్దిక్కెంచి గింత పరేషానయితున్రా. గిసొంటివి వూర్ల చానా అయ్తుంటయ్ పతిరోజూ. గిసొంటి న్యూస్ చానా న్యూస్ పేపర్లగిట్ల రాదు సార్.

ఇంత దారుణమైన వార్త నీకు అంత తేలిక విషయంలాగా అనిపిస్తుందా?

అర్రే, ఏంది సార్ నేనేందో జెప్తాంటే మీరేందో అనుకుంటున్రు, గెట్ల జెప్పాలె మీకు. మీకేమెర్క సార్ గిసొంటి ఇసయాలదిక్కెంచి. గీ లెక్క సంపుడు మంచిదని జెప్తలేద్సార్. నాగ్గిట్ల గిసొంటి ఇసయాలు ఎవ్వల్లన్న జెప్తే బగ్గంటె బగ్గ కోపమొస్తది సార్. సార్ నేనొక్క ఇసయమడ్గతా జెప్తార? ఎవ్వల్లన్న పిల్లల పెండ్లి జేసేటప్పుడు ఏంజేస్తర్, ఏంజూస్తరు సార్? మొదలేమడ్గతరు? మీకులమేందని అడ్గతరా లేదా? కులందిక్కెంచి ఏం పరెషాన్లు జూసిన్రు మీరు. మీయసొంటి సిటి వాల్లకేమర్థం అయ్తది సార్. మీర్గిట్ల ఎప్పుడైన వూర్ల గిట్ల వెర్గినుంటే అర్థమయ్తది కులందిక్కెంచి గెసొంటి పరేషాన్లు జూస్తరు వూర్ల అని. ఇగ మతం గిట్ల వేరయ్తే గా మన్సులు చానా పరేషాన్లు జూడాలె. పడేటోన్కే ఎర్కతదన్నట్లు, ఎవల్కన్న జెప్పిన నమ్మర్ సార్.

అవును నేను సిటివాడిని, నాకేం తెలుసు. సరి చెప్పు వింటాను.

చిన్నప్పుడు మా అమ్మ జెప్తుండె మన్సులల్ల గందర్కి రక్తమొక్కటె అని, రక్తమ్ల తక్వ కులం ఎక్వ కులం గిసొంటివేమీ వుండయ్. తక్వ కులమోని రక్తంబి ఎక్వ కులమోనికి పనికివస్తదా రాదా సారూ? మా వూర్ల జమీన్దార్ విడ్డె, గంటె పోరడు పదేనేండ్ల వయస్ల యాక్సిడెంట్ అయ్నుండె. బగ్గంటె బగ్గ రక్తం వోయినుండె, దవకానగ్గిట్ల తొల్కవోయిన్రు. గాడ డాక్టర్లు జెప్పిన్రు జల్ది రక్తం గిట్ల ఇయ్యకుంటె పోరడు జచ్చిపోతడని. తక్వ కులపోల్లను ఎక్వ కులపోల్లను వూర్ల పొలగాన్లందర్ని తొల్కవోయిన్రు దవకానకు రక్తం గావాల్నని, గా పోరన్కి రక్తం ఇయ్యనికి. నేన్బి ఇచ్చిన సారూ గా పోరన్కి రక్తం. గప్పుడు నా వయస్బి పదేనేండ్లుంటుండె. గా పోరడు మూడు నెలలైనంక లేచి తిరిగిండు.

నేనొక్క ఇసయం జెప్తే పరేషాన్ అయ్తరు. ఒక్క దినం పొద్దుగాల పొద్దుగాల గంటె నాల్గు గంట్లకు బగ్గంటే బగ్గ కడ్పు నొస్తుండె, దొడ్డిగ్గిట్ల వొయినుంటి మా ఇంటి పక్కపొంటి పొలంకాడ. గా పొలం పక్కపొంటి ఒక దిక్కు కాల్వ, గింకొక్క దిక్కు బంజర్ భూమిగిట్ల ఉంటుండె. దొడ్డిగిట్ల వోనికి వూర్ల గా బంజర్ భూమిగిట్ల వోతుండె మేం. పొద్దుగాల పొద్దుగాల గా బంజర్ల జెముడు చెట్లకాడికి వోయిన దొడ్డికి. అమాసన్నట్లు ఆకాసమ్ల చంద్రుడుగిట్ల లేకుండె గా పొద్దుగాల. బగ్గంటె బగ్గ చీకటుండె, ఏమీ కానరాకుంటుండె, జర్రంత బయంగిట్ల అయితాండె, గంటె దెయ్యాలు బూతాలు గసొంటి వాటి దిక్కెంచి గాదు సారూ. పొలాలల్ల ఎల్కెలు, కప్పల్గిట్ల దిననికి తాచుపాముల్ కట్లపాముల్గిట్ల తిరుగ్తాయి. గంద్కె, గా చీకట్ల ఏ తాచుపామ్నో సూడకుంట దొక్కితె పానం గిట్ల వోతదని బయం.

గాడ కూకున్నంక, ఎవ్వలో లొల్లి లొల్లి జేసుకుంట మాట్లాడేది ఇనొచ్చింది. ఎవ్వలూ కాన రాకుండె. ఎవ్వల్లబ్బా పొద్దుగాల పొద్దుగాల గీడేంజేస్తున్రని జర్రంత దగ్గెరకు వోయి జూసిన గా జెముడెన్క ఎవ్వల్కీ కానరాకుండా కూకొని. ఎవ్వలో మా వూరోల్లైయితె గాదని దెల్సింది. సప్పుడు జెయ్యకుంట ఇన్న వాల్లేం మాట్లాడుతున్నరని. మీగ్గిట్ల జెప్తె నమ్మర్ సారూ.

ఎవ్వల్నో బొందవెడ్తున్రని ఎర్కయ్యింది. అర్రె గింత పొద్దుగాల ఎవ్వల్ని బొందవెడ్తున్రు, గదీ గాకుంట వేరెవ్వలో వూరోల్లు గిడ్కొందుకు వచ్చిన్రని పరేషానైన. వాల్ల మాటల్లల ఎర్కయ్యింది మా వూర్ల ఒక్క పోరిని పోరగాన్ని నాతిరి సంపి గీడ బొందవెడ్తున్రని. వాల్ల మాటలల్ల కథ ఎర్కయ్యింది. ఏంజెప్పాలె గా పోరోల్ల కథ. గా పోరి మా వూర్ల మాదిగాయ్నె విడ్డన్నట్లు మంచిగ జద్వుకున్నది సారూ పట్నమ్ల. ఇంకొక్క సమస్తరమ్ల డాక్టర్గిట్ల అవ్తుండెనని జెప్పిన్రు. మీక్జెప్పినుంటి గదా గా జమీన్దార్ పెద్ద కొడ్కూ ఈయ్నె, గంటె గా చనిపోయ్నామె దోస్తన్నట్లు. వాల్లిద్దరు పట్నమ్ల జద్వెటోల్లు, వాల్లదేం దోస్తినో వాల్లదేం కథనో నా కెర్కలే. ఈ సచ్చిపోయిన పోరడు నేను రక్తమిచ్చిన వాని పెద్దన్నన్నట్లు. నాగ్గిట్ల కాల్లొన్కినయి. ఏంజెయ్యాల్నో తెల్వకుండె. సప్పుడు జెయ్యకుంట, ఎన్కకి దిర్గకుంట మా ఇంటికుర్కిన. నాల్గు రోజుల్ జ్వరమొచ్చింది సారూ నాగ్గిట్ల. తర్వాత వూర్ల పుకార్వుట్టింది గా పోరి పోరడు యాడికో పారిపోయిన్రని. ఏమయ్యిందో ఎర్కున్నా సప్పుడు జెయ్యకుండ ఉన్న సారూ. గిప్పడిదంక ఎవ్వల్కంటె ఎవ్వల్కి జెప్పలె. ఎన్నో ఏండ్ల తర్వాత మీకె జెప్తున్న. గా ఇసయం యాదికొస్తెనె, వొన్కు వుడ్తది సారూ.

అర్రె, నువ్వు ఈ విషయం పోలీసులకు చెప్పలేదా, యాదగిరీ. ఎంత పని చేసావు?

ఏంది సారూ, నాకేమయినా పిచ్చి లేసిందన్కున్రా ఎవ్వల్కన్నా ఈ ఇసయం జెప్పనికి. మీ కెర్కె లేద్సార్ గంద్కనే గిసొంటి మాటల్జెప్తున్రు. మా వూర్ల ఎవ్వల్కైన ఈ ఇసయం ఎర్కైతె వాల్లను బత్కనివ్వరు. పోలీసోల్లకి జెప్తె ముందుగాల నన్ను బొందవెడ్తరు. గంద్కని జెప్పిన సారూ గిసొంటి ఇసయాలు మీకర్దం గావని.

**PS : కులాలు మతాల కుళ్ళుతో ఇలా కొట్టుకు చావడం ఎప్పుడు మారుతుందో ఈ భారతదేశంలో. బహుశా పల్లీయులు గ్రామాల నుంచి బయటపడితే కానీ ఇలాంటి కుళ్ళునుంచి బయట పడటం కష్టం. ఈ మధ్య జోరుగా పెరుగుతున్న కులాంతర, మతాంతర, భాషాంతర వివాహాలు బహుశా మెల్లమెల్లగా ఈ పరిస్థితులను మారుస్తాయని ఆశించడం తప్పులేదేమో.** ✤


ROYAL REALTY AUSTIN

Royal

RESIDENTIAL • COMMERCIAL • INVESTMENT • PROPERTY MANAGEMENT

Be Real Be Loyal That Makes You Royal



THOMAS MATHEW
REALTOR

512.786.7277

thomas@royalrealtyaustin.com

* Cash back up to 2.5% for buyers

* Listing fee as low as 1%

* conditions apply

HealthCare.com
HealthCare Made Simple

Koteswara Rao Kunda, MD

MP

Man Pasand
SUPERMARKET

కవిత

# చిరకాలపు చిరు కోరిక!

– డా॥ వెంకట నక్షత్రరాజు

తెలుగు భాష
నా మది వెలుగు భాష
తెలుగు యాస
నా హృది తలుపు తట్టి
పిలుచు ఘోష

కమ్మనైన కవనమొకటి,
తీయనైన కవిత యొకటి,
కంచి చేరు కథనొక్కటి,
వినాలని చిరకాల కోరిక!

హృద్యమైన పద్యమొకటి,
అనవద్యమైన గద్యమొకటి,
అందమైన కందమొకటి,
చదవాలని చిరకాల వాంఛ!

మత్తుగొలిపె మత్తకోకిలొకటి,
రసములూరు సీసమొకటి,
తేనెలూరు తేటగీతినొకటి,
వీనులార విందామని చిన్ని ఆశ!

అచ్చ తెనుగు పాటలను,
అచ్చెరువుల మాటలను,
స్వచ్ఛమైన ఉచ్చారణలు,
ఒక్కసారి విందామని ఆకాంక్ష !

వెన్నముద్ద తిన్నట్టు,
జున్నుపాలు తాగినట్టు,
వెన్నెలలో తడిసినట్టు,
కన్నతల్లి పిలిచినట్టు,

పోతన పద్యాల జలపాతాల్లో,
నన్నయ, పెద్దన పద జలనిధి లోతుల్లో,
తిక్కన, వేమన పద సైతల నదుల్లో,
జలకాలాడాలని చిర కోరిక - చిరు కోరిక!

కృష్ణశాస్త్రి పాటల పసిడి మేడలను,
విశ్వనాథ కల్పతరువు లేనీడలను,
శ్రీరంగం ప్రస్థానపు మెరుపుదాడులను,
సినారె విశ్వంభర దివ్యవీథి జాడలను,
కనులారా చూడాలని ఆరాటం!

తెలుగు పలుకులు -
తెలుగు జిలుగులు,
తెలుగు వెలుగులు -
తెలుగు తళుకులు,
తెలుగు మెరుపులు,
తెలుగు తలపులు,
తెలుగు సౌరభం,
తెలుగు వైభవం!
వెల కట్ట లేని మధురానుభవం!

దేశ భాషలందు తెలుగు లెస్స -
ఇల కవులందరిలో
తెలుగు కవులే హైలెస్స!

*With Best Compliments From :*



**Pravardhan Chimmula Family**

SPICE

FINE INDIAN CUISINE

ALWAYS FRESH • HEALTHY • DELICIOUS

500 Canyon Ridge Dr, Austin,TX (Parmer & IH 35 Intersection)

spicefineindiancuisine.com, Ph : 512-432-5727/512-567-992

# ఆరోగ్య ప్రదాత - ఆదిత్య భగవానుడు

## (ఆధ్యాత్మికం - ఆంతర్యం)

- కందుకూరి జగన్నాథచారి

**ప్రత్యక్ష దైవమైన** సూర్యభగవానుడు విశ్వంలోని సర్వప్రాణి కోటికి ఆరోగ్య ప్రదాత. ఉదయభానుడి లేలేత కిరణాలతో మన శరీరానికి ఎంతో ప్రయోజనం. శారీరక దారుఢ్యానికి, పటుత్వానికి ఉదయాన్నే కొంత సమయం ఆరుబయట సూర్యరశ్మిలో గడపడం ద్వారా మనకు కావలసినంత (ఆక్సిజన్) ప్రాణవాయువు లభిస్తుందని సర్వులకూ విదితమే. ఇట్టి విషయం వైజ్ఞానికపరంగా కూడా ధృవీకరించబడి, వైద్యులు కూడా ఉదయం సూర్యరశ్మిలో ఖచ్చితంగా కొంత సమయం నడవటం, లేదా యోగా, ఏవేని శారీరక వ్యాయామాలు - సాధనలు చేయటం అత్యంత ఆవశ్యకమని తద్వారా సహజసిద్ధంగా మన శరీరానికి కావాల్సిన కాల్షియం, 'డి' విటమిన్ వగైరా మనకు లభించగలవనీ సూచించుట కూడా మనందరికీ తెలుసు.

అందుకే మన పూర్వీకులు, మహర్షులు సర్వమానవ హితోభిలాషులై వారి యొక్క సంపూర్ణ మేధస్సును ధారబోసి, స్వానుభవంతో ఆచరించి, అనుభవించి సృష్టిధర్మంలోని రహస్యాన్ని, ప్రాకృతిక ధర్మాల్ని సమూలంగా ఆకళింపజేసుకొని, తమ భావి తరాలకు అటు ఆధ్యాత్మికతతో పాటు శారీరక - మానసికపరంగా కూడా ప్రయోజనం చేకూరునట్లు, బహుముఖ దృష్టితో మానవ జీవన గమనానికి ఒక దిక్సూచిలాగా ఆధ్యాత్మికత - సంస్కృతి - సాంప్రదాయాల మేళవింపుతో ఒక నిర్దుష్టమైన నియమావళిని రూపొందించి మన పాలిట వరప్రసాదంగా మార్గదర్శనం చేసారని మనం గ్రహించి, ప్రతి కుటుంబంలోని పెద్దలు స్వయంగా ఆచరిస్తూ వారి - వారి సంతానానికి స్ఫూర్తిని కలిగించాలి. తద్వారా పుణ్యం, పురుషార్థం తప్పక లభిస్తుందనటం నిస్సందేహం.

అందుకుగాను వేకువజామునే లేచి స్నానం చేసిన తదుపరి ఉదయం సమయంలో, బాల భానుడి లేలేత కిరణాలు ప్రసరించువేళ, సూర్యరశ్మిలో కొంత సమయం ముకుళిత హస్తాలతో ప్రార్థన చేసుకోవటం మన జీవన విధానంలో ఒక దినచర్యగా ప్రతిరోజు పాటిస్తూ, మన పిల్లలకు చిన్నతనం నుండే స్ఫూర్తిని కలిగించి, ఒక అలవాటుగా చేస్తే, పిల్లలు తప్పక ప్రభావితులై వారి జీవనశైలిలో ఈ అలవాటును ఒక భాగంగా చేసుకొని, తప్పక పాటించుటకు అవకాశం ఏర్పడుతుంది.

(ఇందుకుగాను ప్రార్థన సమయంలో కనీసం 20 - 30 ని॥లు 'ఆదిత్య హృదయం శ్లోకములనుగానీ, సూర్యాష్టకాన్నిగానీ, లేదా ఓం ఆదిత్యాయ నమః అని గానీ ఓం భాస్కరాయ నమః అని గానీ మననం చేసుకుంటూ ఉండాలి.)

దీని వల్ల ఆధ్యాత్మికత వారి - వారి జిజ్ఞాస పరిధి మేరకు, ఏమాత్రం ప్రేరణ కల్పించబడుతుందో ప్రక్కన పెడితే, శారీరక - మానసిక, ఆరోగ్యం - ఉల్లాసం, భగవదనుగ్రహం తప్పక లభిస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

పై విషయాలు ఎల్లరుకూ తెలిసినవే అయినప్పటికీ, మన పూర్వులతో రూపొందించబడిన ఆధ్యాత్మిక నియమావళిలో నిక్షిప్తం చేయబడిన, నిగూఢమైన ఆరోగ్య రహస్యాలు - తదితర ప్రయోజనాలు ఎలా వుంటాయో ఉదహరించుటకుగాను, మచ్చుగా సూర్య నమస్కారాల ఆవశ్యకతను పేర్కొనటమైనది. ఇట్టి విషయాన్ని గ్రహించి మనం ఈరోజు నుండే ఈ సత్కార్యాన్ని ప్రారంభిద్దామని, యిన్ని కోణాల్లో ఆవిష్కరించబడి దిశానిర్దేశం చేయబడినందుననే మనకు ఆధ్యాత్మికత, అత్యంతావశ్యకమని మనందరమూ మరొక్కసారి మననం చేసుకుంటే బాగుంటుందని ఆశించి ఈ వ్యాసం ద్వారా విపులీకరించే ప్రయత్నం చేసానని మనవి చేస్తూ!

భవదీయుడు
**రచయిత**



Biryani Pot®
"Authentic Hyderabadi Food House"
INDIAN CUISINE




Spectacular Selections
Known for its unique Designs...
S S DECORS
To make all your Dreams come True in any of your upcoming Events we are here to serve you better...
Contact : Sailaja
Phone : (630) 235 - 9257
Email : ssaustindecors@gmail.com
Follow us: https://www.facebook.com/SpectacularDecor/
House warming cermonies
Birthday Parties
Weddings
Baby Showers
Half Saree functions
Mehandi
Custom Cakes
Custom Cookies matches your theme
Balloons decorations
All Events in one single place ... SSDecors

కవిత

# దశావతారములు

- డా॥ వెంకట నక్తరాజు

భళిరా చేతలు శ్రీ విష్ణు మూరితి!
వినరా కైతలు ఓ కృష్ణ మూరితి!

పాల కడలిలో నీ పడక అయ్యె!
శేష శాయి నీకు శయ్య అయ్యె!
జోల పాడుతూ అతి ముచ్చటగా
నిత్యము నీతో మా లచ్చి తల్లీ!

భళిరా చేతలు శ్రీ విష్ణు మూరితి!
వినరా కైతలు ఓ కృష్ణ మూరితి!

మీనమై, ఆపై ఆది కూర్మమై
వరాహమై శ్రీ నరసింహమై,
బ్రహ్మచారివై, పరశుధారివై,
ధరణి భారమును రూపు మాపితివి,
ధర్మము బాగుగ పెంపు జేసితివి!

భళిరా చేతలు శ్రీ విష్ణు మూరితి!
వినరా కైతలు ఓ కృష్ణ మూరితి!

తత్త్వము, ధర్మము తెలిసినాడవు,
కర్మము, మర్మము ఎరిగినాడవు,
నిత్యము సత్యము నడచినాడవు,
రాతిని నాతిగ చేసినాడవు,
మాత సీతను వలచినాడవు,
భరతుని నిరతము తలచినాడవు,
ఋషి సత్తముల కొలిచినాడవు,
వాతజాతుని మదిలో, హృదిలో,
మాత సీతతో నిలిచినాడవు!

భళిరా చేతలు శ్రీ విష్ణు మూరితి!
వినరా కైతలు ఓ కృష్ణ మూరితి!

సీత కోసమై అడవిలొ తిరుగుతు,
కోతి రాజుతో మైత్రిని జేసి
కాలిగోటితో మహిమను జూపి,
వాలిని గూల్చిన ఘన విల్లుకాడవు!

కబంధహస్తుని, ఖర దూషణులను,
ఇంద్రజిత్తును, కుంభ కర్ణుని,
దారుణ రావణ మైరావణాదులను,
జగతి హితముకై హతము జేసితివి,
రామ రామ శ్రీ రామ యని
శివుడు ప్రేమతో నీ జపము జేసెను!

భళిరా చేతలు శ్రీ విష్ణు మూరితి! -
వినరా కైతలు ఓ కృష్ణ మూరితి!

మంచి వారిని సంరక్షింపగ,
ముంచు వారిని కడు శిక్షింపగ
మంచిగ పుణ్యము పెంపు జేయగ
సంచిత పాపము తుంచి వెయగ,
అవతరించితివి శ్రీ కృష్ణ మూర్తివై,
అవధరించిము ఓ విష్ణు మూరితి!

గొల్ల పల్లెలో, గోపెమ్మలతో
అల్లరి చేసి, ఆవుల గాచి,
కురు భూమిలో, కుంతి పుత్రుని
శోకము బాపి గీతను పలికిన
అచ్యుత కేశవ హరి నారాయణ!

భళిరా చేతలు విష్ణు మూరితి!
వినరా కైతలు కృష్ణ మూరితి!

భళిరా చేతలు శ్రీ విష్ణు మూరితి! -
వినరా కైతలు ఓ కృష్ణ మూరితి!







ప్రపంచంలోనే మొట్టమొదటి భగవద్గీత స్థూపం. దీనిని Bentonville, AR లో స్థాపించారు.

## గుడిలో ఎందుకు ప్రదక్షిణలు చేస్తారు?

'ప్రదక్షిణం'లో 'ప్ర' అనే అక్షరము పాపాలకి నాశనము.... 'ద' అనగా కోరికలు తీర్చమని, 'క్షి' అన్న అక్షరము మరుజన్మలో మంచి జన్మ ఇవ్వమని, 'ణ' అనగా అజ్ఞానము పారద్రోలి ఆత్మజ్ఞానము ఇవ్వమని.

గుడిలో భగవంతుడి చుట్టూ తిరిగే ప్రదక్షిణలో ఇంత అర్థం ఉంది. పూర్వం ఆదిలో వినాయకుడు పార్వతీ, పరమేశ్వరుల చుట్టూ తిరిగి విశ్వానికి ప్రదక్షిణ చేసిన ఫలం పొందాడు. కాన భగవంతుని చుట్టూ చేసే ప్రదక్షిణ విశ్వ ప్రదక్షిణమవుతుంది. ఆత్మ ప్రదక్షిణ అవుతుంది. భగవంతుడా ! నేను అన్నివైపుల నుంచి నిన్నే అనుసరిస్తూ ధ్యానిస్తున్నానని అర్థం.

# యాద్గిరిగాని ముచ్చట్లు

2

– ఎస్.వి. ప్రసాద్

**ఏం** యాదగిరి అదోలాగా ఉన్నావు ఇవాళ్ళ? ఏమయ్యింది చాలా విచారంగా, దిగాలుగా ఉన్నట్టున్నావు, ఏంటి విశేషం?

ఏం జెప్పాలె సార్ మా ఊరు పొలగాడొకడు సచ్చిపోయిండీడ. చానా చిన్న వయస్సు సార్ గా పోరనిది.

ఏమయ్యిందయ్యా? ఈ దేశంలో చనిపోయాడా, ఎలా?

గా పోరనిది మా వూరే సార్. గీడనే కనస్ట్రక్షన్ కంపెన్ల లేబర్ అన్నట్లు – తాపి పని సెంట్రింగ్ పని గిట్ల జేస్తుండె. వయస్సు ఇర్వైనాల్గో ఇర్వైఐదో. గీ పైలికి నేన్ గా పోరన్ని మార్కెట్ల గల్సినుంటి. గంత మంచిగనే గొడ్తుండె నేన్ ఆ పోరన్ని గల్సినప్పుడు. ఎవ్వలన్కోనేలేదు గా పోరడు గిసొంటి పన్జేస్తడని.

ముందు ఏమయ్యిందో చెప్పవయ్యా, బాబూ. అంత చిన్న కుర్రోడు ఎలా చనిపోయాడు? ఏమయ్యిందేమిటి?

మీ కెర్కెగదా సార్ రెండు రోజ్ల కింద న్యూస్ పేపర్ల గిట్ల వచ్చింది మీరె జూపెట్టిర్రు ఎవ్వల్లో పోరడు స్పీడ్లపోతున్న కార్ కిందకి దుమ్కిండని, గా పోరడే.

అవునా? ఆ పిల్లోడెవరో డబ్బు కోసం స్పీడుగా వెళ్తున్న కార్ క్రిందకి దూకి ఆత్మహత్య చేసుకున్నాడని రాసారు న్యూస్ పేపర్లో. న్యూస్ పేపర్లలో ఏవో లేనిపోని మాటలన్నీ రాస్తారని నేనా వార్త పక్కకి నెట్టేసాను. ఏమయ్యిందేమిటి అస్సలు?

మీకెర్కె గదా సార్. గీడ ఎవ్వలన్న వేరేవాని దిక్కుకెంచి గిట్ల సచ్చిపోతే, ఎవ్వల్ వల్ల చనిపోయిండో వాల్లు చనిపోయిన వాని కుటుంబానికి పైసలిస్తరని. గా పోరడు గిసొంటి బాగోతం పైసలదిక్కెంచే జేసిండని జెప్పిండు గా పోరని రూమ్లున్న వేరే పోరడు. నాక్బీ ఎర్కెలేకుండె సార్. చానా దినమ్లు కెంచి గా పోరడు బ్లడ్ మనీ గురించే మాట్లాడ్తుండెనని వాని రూమ్లు పోరడు చెప్పిండు. ఎన్ని పైసలొస్తయ్, నిజంగనే ఇస్తరా లేకుంటే ఊకనే గట్లంటరా అని అడిగిండంట. వాని రూమ్లు పోరనికేమెర్క వీడు గిసొంటి బాగోతం ఎందుకడుగ్తుండని. గా పోరడు ఈ దేసమ్లు చానా సమత్సరాల కెంచి గీడనె ఉంటుండె, వానికి దెల్సినవన్ని జెప్పిండంట బ్లడ్ మని దిక్కెంచి. గీ కథలన్నీ ఎందుకు జెప్పిన్రబై అని బగ్గంటె బగ్గ బాద పడ్తున్నడు వాని రూమ్లు పోరడు. గిసొంటి బాగోతం గిట్ల అయ్తదని ఎర్కుంటె చెప్పకపోతిని అంటా ఏడుస్తుండె వాని రూమ్లు పోరడు.

అయ్యో రామ! పాపం బ్లడ్ మనీ కోసం ఇలా ఆత్మహత్య చేసుకున్నాడా ఆ పిల్లోడు. పాపం, ఏదో డబ్బుల ఇబ్బంది ఉండి వుండవచ్చు. అయినా కానీ ఇలా ఆత్మహత్య చేసుకోవడం చాలా దురదృష్టకరం. పాపం ఆ పిల్లాడికి ఎంతమందున్నారో వెనకా ముందూ, వాళ్ళు ఎంత మనోవ్యధకి గురి అవుతున్నారో.

నా లెక్కనే చాన పేద కుటుంబం గా పోరనిది. గీడికి రానికి లక్షా యాభై వెయ్యిల రూపాయలు అప్పు జేషిండంట. మూడు సమత్సరాల కెంచి పైసల్గిట్ల ఇంటికి వంపుతున్నా మిత్తికే పైసలన్ని సాల్తలేదని వాని రూమ్లు పోరనికి జెప్పిండంట.

గా పోరన్కొక చెల్లె గిట్ల ఉన్నదంట, ఆయ్మె పెండ్లి గిట్ల చెయ్యనికి పైసల్ కూడవెట్టుకోనికి గీడికొచ్చిండంట. అన్యాలంగా సచ్చిపోయిండు సారూ. గీడ్కి రాకుండుంటె గాడనె గెట్లనో గట్ల చెల్లెలు పెండ్లి జేస్తుంటుండెనేమో గా పోరడు. గటు తీస్కున్న అప్పూ తీర్వనికి అవ్వకపాయె, చెల్లెలు పెండ్లి కష్టం అయితుందని గిసొంటి బాగోతం జేసిండీ పోరడు. వాడు జస్తె బ్లడ్ మనీతోని చెల్లెలు పెండ్లి అయ్తదని వాని అప్పుబీ తీర్తదని గిసొంటి పన్జేసిడాపోరడు. ఏం జెయ్యాల సార్ గంద్కనె పొద్దుగాల కెంచి పరేషాన్లున్న గంద్కే జర్ర పానం బాగలేదు.

**PS :** చాలా డబ్బు సంపాదించవచ్చేమోనని కొండంత ఆశతో తెలియక తలమునిగేలా అప్పుసొప్పులు చేసి తమ జీవితంలో కష్టాలను మరింత పెంచుకుని పరదేశాలకు తరలివెళ్ళే ఎందరో అమాయక ప్రజలు, తమ జీవితంలో వత్తిళ్ళకు తట్టుకోలేక చివరికిలా బలికావడం సబబు కాదు. దీన్ని మార్చేదెలా? ✤

MATHNASIUM®
The Math Learning Centre

Round Rock
512-415-5371

Cedar Park
512-869-6284

AUTHENTIC
Kumar's
INDIAN FOOD

KUMAR'S AUSTIN
South Indian Village Cuisine

కవిత

# మారాలి! మారాలి! మనమంతా మారాలి!....

– కందుకూరి జగన్నాథచారి

ఏమవుతుంది? మన సమాజం!
ఎటు వెళ్తున్నాం....?
తిరోగమిస్తున్నామా!.... పురోగమిస్తున్నామా!
నాగరికులమౌతున్నామా?....
అనాగరికులమౌతున్నామా?
మేధస్సు పెరుగుతోంది....!
విజ్ఞానం విస్తరిస్తోంది....!
మానవ మేధస్సు - కంప్యూటర్ పరిజ్ఞానం....
విస్తరిస్తోంది.... విస్తరిస్తోంది.... విశ్వవ్యాపితంగా!
దూసుకెళుతున్నాం.... అంతరిక్షంలోకి....
చేసుకోబోతున్నాం.... చంద్రమండలమే
విహార స్థలంగా!.....
అయినా....?
మనస్సు పొరల్లో.... ఏదో వెలితి!
అంతరాళాల్లో.... ఏదో అలజడి!
గుండెనెవరో.... పిండివేస్తున్నట్లు....
నాణానికి ఇరువైపులా 'బొమ్మ.... బొరుసులా!....
సమాజపు.... మరో పార్శ్వంలోకి....
మనస్సు మరల్చినపుడు....
మానవ పోకడలు!
మారుతున్న సమీకరణాలు!
జీవితమంటే విలాసం....
జీవితమంటే ఆడంబరం....
జీవితమంటే డబ్బు....
కాదు.... కాదు.... డబ్బే జీవితంగా....
మారిన ధోరణి....!
మంటగలిసిన మానవత్వం....!
మింటికెగిసిన దానవత్వం....!
తల్లి లేదు.... తండ్రి లేదు....
వృద్ధులని లేదు.... పసిపిల్లలని లేదు....,
మానభంగాలు, భ్రూణహత్యలు,
వయస్సుతో.... వావి వరుసలతో పనే లేదు!
ధన దాహం - రక్త దాహం,
బరితెగించిన నరహంతకుల
దారుణ హత్యాకాండ!? ఘోరకలి!?
విస్తరిస్తోంది.... విదేశీ సంస్కృతి....
విజృంభిస్తోంది.... విశృంఖలంగా....!
ఇదా మన సంస్కృతి?.... ఇదేనా మన ప్రగతి?....
కాదు.... కాదు.... కానేకాదు....
అందుకే....
మారాలి.... మారాలి
మనమంతా మారాలి....
మనసున్న మనుషులుగా....
మానవత్వం నింపుకుంటూ....
మంచితనం పెంచుకుంటూ!
కావాలి....! కావాలి....!
జీవిత నాణెపు.. 'రెండు పార్శ్వాలు'
మానవత / నాగరికతగా
అప్పుడే....!
జీవితానికి చెల్లుబాటు....
పుట్టుకకు సార్థకత....

*With Best Compliments From :*



# BALLADA'S FAMILY

**REDDY N GADDIKOPPULA**
REALTOR
512 670 6083
reddy@trinitytxrealty.com



**TRINITY TEXAS REALTY INC.**

RESIDENTIAL • COMMERCIAL • INVESTMENT

2251 S Bagdad Road, Unit 101-102, Cedar Park 78613.
Phone: 512.279.4596 Fax: 512.777.4035

కవిత

# భక్తి - శక్తి

- సుశ్రీ

రానున్న విజయదశమి సందర్భముగా "భక్తి నిను కొలిచెడి శక్తి నిడుమ" అనే మకుటముతో 10 ఆటవెలది పద్యములు కూర్చడమైనది.

చలనచిత్రమన్న చకచకా పరుగెత్తి
నిముష కాలమందు నిలుతు మమ్మ
దైవ నామమనగ తలపులు పదివేలు
భక్తి నినుగొలిచెడి శక్తి నిడుమ!

వలసపోదుమింక వారంతముల యందు
ఎంత దూరమైన చింత లేక
నిన్ను తలచినంత నిదుర వచ్చును గదా
భక్తి నినుగొలిచెడి శక్తి నిడుమ!

కనుట కొఱకు శక్తి కలిగించి కాచుచు
వినికిడిచ్చినావు విధిని నెఱప
పదము పలుకగాను పరిపరి యోచనల్
భక్తి నినుగొలిచెడి శక్తి నిడుమ!

తినెడు వేళలందు తిలకించవలెనంటు
మెతుకు మెతుకులోన వెదకు చుందు
నీదు శక్తి నన్ను నేలాగు చేరునో
భక్తి నిను తెలిసెడి శక్తి నిడుమ!

కబురులాడు వేళ కానము సమయము
ఆటలాడువేళ యలసిపోము
పూజసేయుటన్న పోరుపెట్టున్మది
భక్తి నిను గొలిచెడి శక్తి నిడుమ!

ఆదిశక్తి వీవు అఖిలాండ కోటికి
శక్తి వాక్కునిచ్చు శారదాంబ
ఇంద్రియములనెల్ల ఇడుగడపడకుండ
భక్తి నిను గొలిచెడి శక్తి నిడుమ!

ఎల్లజీవుల యందు నిన్ను చూచెద గాక
విన్న ప్రతి పదమును వేదమౌతు
పలుకు మాటలెల్ల పారాయనమ్ముగా
భక్తి నిను గొలిచెడి శక్తి నిడుమ!

ఆరు చక్రముల్లు నదుపునందుంచుచు
శత్రువర్గములను జయము పొంది
అశ్రుతర్పణమ్ము ఆర్తితో నర్పించి
భక్తి నిను గొలిచెడి శక్తి నిడుమ!

పూలదండలేల పుష్పించ చక్రముల్
తోయమేల తల్లి తొణక కనుల
ఫలములిడెద నీకు పనిచేసి ఫలితమ్ము
భక్తి నిను గొలిచెడి శక్తి నిడుమ!

సకల సృష్టి నేడు శాంతితో మెలుగగా
కరుణతోడ జనుల గావుమమ్మ
పాడి పంట యింట పఱగుచు నుండేట్లు
భక్తి నిను గొలిచెడి శక్తి నిడుమ!

✤

**Deepa Naik, DDS**

# CEDAR SMILES
## PEDIATRIC DENTISTRY

**512-236-5111**

*Lifetime of Healthy Smiles*

www.cedarsmilesdentistry.com

**మన రేడియో**

మన సంగీతం... మన సంస్కృతి...

# సరస్వతీ నమస్తుభ్యం

- డా॥ పాలపర్తి శ్యామలానందప్రసాద్

*దసరా రోజుల్లో సరస్వతీ పూజ ప్రత్యేకంగా చేస్తారు. ఆశ్వయుజ శుద్ధ సప్తమినాడు వచ్చే మూలానక్షత్రం నుంచి విజయదశమినాడు వచ్చే శ్రవణ నక్షత్రం వరకు ముఖ్యమైన రోజులుగా భావిస్తారు. మూలా నక్షత్రంనాడు విజయవాడ కనకదుర్గకు సరస్వతీ అలంకారం చేస్తారు. దేవీ ఆలయాల్లో చిన్నపిల్లలకు అక్షరాభ్యాసాలు చేస్తారు. మహిషాసుర వధ నేపథ్యంలోనే అమ్మవారు మహా సరస్వతిగా అవతరించిందని పురాణ కథనం.*

యాకుందేందు తుషారహారధవళా యా శుభ్రవస్త్రాన్వితా
యా వీణా వరదండమండితకరా యా శ్వేత పద్మాసనా
యా బ్రహ్మాచ్యుత శంకర ప్రభతిభిర్దేవైస్సదా పూజితా
సా మాం పాతు సరస్వతీ భగవతీ నిశ్శేష జాడ్యాపహా

ఈ శ్లోకం మొదటి రెండు పాదాలు సరస్వతీదేవి సాకారవర్ణన. తెల్లని వస్త్రాలు ధరించి, తెల్లగా మెరిసే తల్లి ఆమె. వీణాపాణియై. తెల్లని పద్మంలో కూర్చుని ఉంటుంది. ఇక మూడో పాదంలో సాకార దేవతలైన బ్రహ్మ, విష్ణు, మహేశ్వరాధి దేవతలు కూడా పూజించే సాకార అతీత శక్తిగా సరస్వతిని వర్ణించారు. నాలుగో పాదం ఆమెను నిరాకార జ్ఞానశక్తి అని చెప్పింది. జీవులలోని జాడ్యాసురులను నిశ్శేషంగా సంహారం చేసే ఆదిపరాశక్తిగా కూడా ఆమె వైభవాన్ని తెలిపారు.



"బ్రాహ్మీ తు భారతీ భాషా గీర్వాగ్వాణీ సరస్వతీ" అని అమరకోశం అమ్మవారి నామ పర్యాయపదాలను వివరించింది. దీనిలో బ్రహ్మపత్నిగా కనపడే సరస్వతి బ్రాహ్మీ. మిగిలినవి వాగ్రూపాలు. చివరి సరస్వతీ నామమే అమ్మవారి తత్త్వానికి మూలమంత్రం. "ఓం శ్రీం హ్రీం సరస్వత్యై స్వాహా" అనే మంత్రాన్ని ఎవరైనా ఎన్ని లక్షలు, కోట్లు అయినా జపించవచ్చు. ఈ నవాక్షరీ జపంతోనే వాల్మీకి వ్యాస కాళిదాసాదులు సాహితీ సృష్టి చేయగలిగారని దేవీ భాగవతం నవమస్కంధం చెబుతోంది.

### దసరాల్లో సరస్వతీ పూజ

శరదృతువు ప్రారంభం కాగానే ఆశ్వయుజ శుద్ధ ప్రతిపత్తు (పాడ్యమి) నుండి నవమి వరకు తొమ్మిది రోజులు దేవీ నవరాత్రోత్సవాలు జరుపుతారు. దశమినాడు విజయోత్సవం నిర్వహిస్తారు. ఇది పురణాలు, ధర్మశాస్త్రాలు, ఆగమశాస్త్రాలు ఏర్పరిచిన ప్రణాళిక. యముని కోరల వంటి వసంత శరదృతువులలో శక్తి ఆరాధన చేసి జన్మసార్థకం చేసుకోవాలని దేవీ భాగవతం చెబుతోంది. దీని వెనుక ఎన్నో భూగోళ, ఖగోళ, జ్యోతిష శాస్త్ర రహస్యాలు ఉన్నాయి. పాడ్యమినాడు కలశస్థాపన చేసి తొమ్మిది రోజులు ఉపవాస దీక్షలో అమ్మవారికి జప, హోమ, పూజాదికాలు నిర్వహించాలి. వీటితోపాటు వివిధాలంకారాలతో అమ్మవారిని దర్శించే సుగుణోపాసన కూడా చేయాలి. బాలాత్రిపురసుందరి వంటి అలంకారాలను ధరింపచేసి ఆగమ విధానంగా పూజించాలి. ఇలా అమ్మవారికి వివిధ రూపాలు, తీర్థప్రసాదాలు, వివిధ నైవేద్యాలతో దీక్షతో సామాజిక క్రమశిక్షణతో అన్నిచోట్లా అందరూ ఒకే పద్ధతిలో జరుపుకొనే నవరాత్ర విధానం రూపుదిద్దుకుంది.

సప్తమి, అష్టమి, నవమి తిథులలో ఆదిపరాశక్తిని త్రిశక్తి స్వరూపిణిగా అర్చిస్తారు. మారేడు చెట్టు మొదట్లో నుంచి అమ్మవారిని మారేడు కొమ్మతో సహా తీసుకువచ్చి మారేడు దళాలతో పూజించటంతో నవరాత్రి ఉత్సవాలు కీలక దశకు చేరుకుంటాయి. ఇదంతా దుర్గాదేవి పూజయే. ముందురోజు రాత్రి షష్ఠి తిథిలో మూలానక్షత్రం మొదటిపాదం గడిచిన తరువాత మరునాడు ఉదయం సరస్వతీపూజ చెయ్యాలి.

### ఖగోళ రహస్యాలు

ఆశ్వయుజం పాడ్యమి కన్యారాశిలో హస్తా నక్షత్రంతో ప్రారంభమవుతుంది. అందువల్లనే దుర్గాపూజలు, కుమారీపూజలు విశేషంగా చేస్తారు. సప్తమి తిథినాటికి మూలా నక్షత్రం వస్తుంది. వృశ్చికరాశిలో తేలుకొండికి పైన వీణామండలం ఉంటుంది. అక్కడే మూలానక్షత్రం తెల్లని కాంతితో మెరుస్తూ కనిపిస్తుంది.

సరస్వతీదేవి జన్మ నక్షత్రంగా మూలానక్షత్రాన్ని మనం చెప్పుకోవటానికి కారణం జ్యోతిషం, ఖగోళశాస్త్రంలో ఉన్న అంశాలే. స్థూలంగా గ్రహాలను, నక్షత్రాలను మంచివిగా, చెడ్డవిగా సామాన్య జనం బండ గుర్తులు పెట్టుకుని భయపడుతూ ఉంటారు. అటువంటివాటిలో మూలానక్షత్రం మొదటిది. ఆ అపోహను దసరా ఉత్సవాలు పోగొడతాయి. ఎవరైనా ఇరవై ఏడు నక్షత్రాలలోనే పుడతారు. అప్పటి నక్షత్రం శాంతి నక్షత్రమైతే బారసాల నాడు చేసిన శాంతులతో ఆ దోషాలు తొలగిపోతాయి. సాక్షాత్తూ జ్ఞాన స్వరూపిణి, విద్యా ప్రదాయిని సరస్వతీదేవి జన్మ నక్షత్రం మూల. ధనూరాశికి అధిపతి గురువు. ఆయన బుద్ధిప్రదాత, జ్ఞానప్రదాత. మూలా నక్షత్రంలో పుట్టినవారు విద్యావంతులు, జ్ఞానవంతులు, కార్యసాధకులు అవుతారు. నక్షత్రాధిపతి కేతువు కారణంగా కర్తవ్య పరాయణులు, మోక్షసాధకులు అవుతారని తెలుసుకోవాలి. కాగా ఈ సంవత్సరం జ్ఞానప్రదాయకుడైన గురువు కూడా వృశ్చికరాశిలోనే సంచరిస్తున్నాడు. ఇది విశేషం.

గురువు అధిపతిగా ఉన్న ధనూరాశి నక్షత్రాలన్నీ తెల్లని కాంతితో ధగధగలాడుతూ ఉంటాయి. గురుగ్రహమూ తెల్లగా కాంతివంతంగా మెరిసే మూలానక్షత్రాన్ని ఆశ్వయుజ శుద్ధ సప్తమికి సమీపిస్తుంది. అందుచేత సరస్వతి తెల్లగా ఉంటుంది. తెల్లని నగలు, తెల్లని వస్త్రాలు, తెల్లని పూలు ధరిస్తుంది అని ఆమెను వర్ణించడానికి, ఆమె జన్మ నక్షత్రం మూల అని చెప్పడానికి ఖగోళ గమనం ప్రధాన కారణం.

### మనోభీష్ట సిద్ధిరస్తు

దేవీ భాగవతం నవమ స్కంధంలో సరస్వతీపూజ, స్తోత్రం, కవచం అన్నీ ఉన్నాయి. నారాయణుని ఆజ్ఞ ప్రకారం ఆమె బ్రహ్మపత్నిగా గంగా సరస్వతుల పరస్పర శాపాలతో నదీరూపాలుగా వారు భూమికి రావటం సరస్వతీదేవిగా, విద్యాప్రదాయిని, జ్ఞాన స్వరూపిణిగా శ్రీమాత లోకాన్ని అనుగ్రహించిన కథ నవమ స్కంధంలోనే ఉన్నాయి.

అక్షర స్వరూపిణియైన సరస్వతి దుర్గామాతయే. అంతా శక్తిమయమే. అమ్మవారి ఉపాసన విద్య కోసం, జ్ఞానం కోసం మొదట చెయ్యాలి అది సప్తమి. సంపద, అష్టైశ్వర్యాల కోసం అష్టమినాడు చేయాలి. దుష్టశిక్షణతో అధికారప్రాప్తి కలగడానికి నవమినాడూ నిర్వహించాలి. సర్వోన్నత స్థితికి దశమి.

నవరాత్రోత్సవాలు మానవజాతికి, మార్గదర్శకంగా ఆయురారోగ్య భోగభాగ్యాల కోసం విద్య, జ్ఞానం, మోక్షేచ్ఛ కోసం నిర్దేశించారు.

మూలా నక్షత్రం అమ్మవారి సుగుణావతారం. సరస్వతీ మూర్తికి ఖగోళశాస్త్రం ప్రకారం జన్మ నక్షత్రం అవుతోంది. కనుక ఆ నక్షత్రానికి మహిమ, గౌరవం అన్నీ సాటిలేనివిగా ఏర్పడ్డాయి. మూలమైనది అనగా ఆదియైనది, ముఖ్యమైనది. మూలానక్షత్రమే ముగ్గురమ్మల మూలపుటమ్మ. ✤

## మంచిమాటలు

**విజయం వరించిందని విర్రవీగకు,**
**ఓటమి ఎదురైందని నిరాశ చెందకు,**
**విజయమే అంతం కాదు,**
**ఓటమి తుదిమెట్టు కాదు.**

**మాట చిన్నదైనా మనసును గాయపరుస్తుంది**
**ఓ చిన్న అబద్ధం అనుబంధాలను తెంచుతుంది**
**అపార్థం కొంచెమైనా మంచి స్నేహాన్ని కూలదోస్తుంది**
**చిన్న రంధ్రం పెద్ద ఓడను ముంచేస్తుంది**
**కారణం చిన్నది.... ఫలితం జీవితకాలం**



SANJIT TAMHANE
REALTOR ®
(C) 512.599.7713 (O) 512.337.0439
sanjit.tamhane@gmail.com

305 Denali Pass Suite C, Cedar Park, TX 78613

RE/MAX 1

EARTHBOUND® EXPEDITIONS
Himalayan Adventure Travel & Trekking

Round Rock Comfort Dentistry
Creating Beautiful Smiles
512-248-8888

## TCA - చిత్రాలు


Telugu Cultural Association, Austin
ఆస్టిన్ తెలుగు సాంస్కృతిక సంఘం


Telugu Cultural Association, Austin
ఆస్టిన్ తెలుగు సాంస్కృతిక సంఘం
ఉగాది మరియు శ్రీరామనవమి
వేడుకలు
MPM


Telugu Cultural Association, Austin
ఆస్టిన్ తెలుగు సాంస్కృతిక సంఘం
ఉగాది మరియు శ్రీరామనవమి


ఉగాది మరియు శ్రీరామనవమి
వేడుకలు
Celebrations


ఆస్టిన్ తెలుగు సాంస్కృతిక సంఘం
ఉగాది మరియు శ్రీరామనవమి
వేడుకలు


Telugu Cultural Association, Austin
ఆస్టిన్ తెలుగు సాంస్కృతిక సంఘం
ఉగాది మరియు శ్రీరామనవమి




Narendra
Aparna


Telugu Cultural Association
KIDS ENTERTAINMENT WITH
MAGIC SHOW, CIRCUS AND LASER SHOW
Round Rock


Telugu Cultural Association, Austin
ఆస్టిన్ తెలుగు సాంస్కృతిక సంఘం


ఆస్టిన్ తెలుగు సాంస్కృతిక సంఘం
దసరా
&
దీపావళి


దసరా
దీపావళి
సంబరాలు


EXIT








Telugu Cultural Association, Austin
TRY TO STOP ME


Telugu Cultural Association, Austin
ఆస్టిన్ తెలుగు సాంస్కృతిక సంఘం


Telugu Cultural Association, Austin
ఆస్టిన్ తెలుగు సాంస్కృతిక సంఘం
SPORTS MEET





## Dr. Satish Thirumalai

Family and Cosmetic Dentist



- Dental care for your whole family
- Build your confidence and have a healthy smile
- Give you the winning smile with modern technology
- Pain free dental care by the best team

**La Frontera Dental**

Dr. Satish Thirumalai, DMD

2711 La Frontera Blvd. Ste 270, Round Rock, TX 78681

512-358-1215

www.lafonteradental.com

### With Best Compliments From

NEW YORK LIFE

# PRAKASH VERMA

**Agent, New York Life Insurance Company**

- Life Insurance
- College funding
- Retirement
- Lifetime income strategies



**Ph : (512) 731 - 4010**

**pverma@ft.newyorklife.com**

**New York Life Insurance Company**
**6200 BRIDGEPOINT PARKWAY, #300**
**AUSTIN, TX 78730-5106**

**PSG GROUP OF COMPANIES**

12702 SHERBOURNE ST., AUSTIN, TX 78729
Broker# 513913, Indus Realty



**GIBY PARACKAL**
INVESTOR / CEO

512 653 6525 (Cell)
512 523 5900/5902 (Off)
giby@psginvestments.com

REAL ESTATE INVESTMENTS / HOSPITALITY
PROPERTY MANAGEMENT / ENTERTAINMENT

*With Best Compliments From*

**Mathews CPA Inc.**

www.mathewscpainc.com

| Business & Individual Tax Filing
| Business Accounting
| Business Setup Consultation | Payroll Services

*Let experts handle your taxes and accounting.*

9415 Burnet Rd, Ste 210
Austin TX 78758



**Mathews Chacko**
Certified Public Accountant

O: 512-710-1000
C: 512-785- 6495
Fax: 512-356-9717
Email: mathews@mathewscpainc.com